# కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు నమ్మొద్దు

■ ప్రచారం ప్రారంభించిన ఎమ్మెల్యే ఆనంద్ ■ ఇంటింటి ప్రచారం ప్రారంభించిన ఎమ్మెల్యే సతీమణి సబిత


ఆలంపల్లి దర్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే ఆనంద్


ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే ఆనంద్ సతీమణి డాక్టర్ సబిత

వికారాబాద్, అక్టోబర్ 16 : పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్లుగా.. సీఎంకేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతున్నదని వికారాబాద్ ఎమ్మెల్యే ఆనంద్ అన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తున్న సందర్భంగా అనంతపద్మనాభ స్వామి, కొత్తగడికి హనుమాన్ దేవాలయంలో పూజలు చేశారు. ఆలంపల్లి దర్గాలో ముస్లింలతో కలిసి ప్రార్థనలు చేశారు. అనంతరం వికారాబాద్ మండలం పెండ్లి మడుగు గ్రామంలో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌యేతర పార్టీలు 50, 60 ఏండ్లపాటు అధికారంలో ఉన్నా సమస్యలు తీర్చలేక విఫలమయ్యారని పేర్కొన్నారు. పెండ్లిమడుగులో 150 మందికి పింఛన్లు, ఐదుగురు దివ్యాంగులకు పింఛన్లు అందించినట్లు తెలిపారు. గతంలో రూ.200 పింఛన్ ఇచ్చినోళ్లు.. 4వేల పింఛన్ ఇస్తామని మోసం చేసేందుకు సిద్ధం అవుతున్నారని.. అప్రమత్తంగా ఉండాలన్నారు. కర్నాటక రాష్ట్రం వారు వచ్చి ఇక్కడ అభివృద్ధి చేస్తామంటే ప్రజలు నమ్మేందుకు సిద్ధంగా లేరన్నారు. స్థానికుడైన తనను మరోసారి భారీ మెజార్టీతో గెలిపించుకుంటే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుచ్చిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ముత్యంరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కమాల్‌రెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు రాంరెడ్డి, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు వెంకటయ్య, పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు అనంత్‌రెడ్డి, గోపాల్, కృష్ణ, కృష్ణారెడ్డి, సర్పంచ్‌లు మాధవరెడ్డి, వెంకటయ్య, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు గయాజ్, నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి, విజయ్‌కుమార్, శ్రీనివాస్‌గౌడ్, మేక చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

**వికారాబాద్ :** బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన పథకాలు ప్రజలకు ఎంతో లబ్ధి చేకూర్చుతున్నాయని ఎమ్మెల్యే ఆనంద్ సతీమణి డాక్టర్ సబిత తెలిపారు. సోమవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని ధన్నారంలో ఎమ్మెల్యే ఆనంద్‌కు మద్దతుగా గడప గడపకు తిరుగుతూ ప్రచారం చేశారు. మహిళలను ఆప్యాయంగా పలుకరించి, బొట్టుపెట్టి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడ్డ తరువాత వికారాబాద్ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ఈ ప్రాంతానికి భారీగా నిధులు తీసుకొచ్చారన్నారు. జిల్లా ఏర్పాటు, బ్రిడ్జి నిర్మాణం, మెడికల్ కళాశాల, తదితర అభివృద్ధి పనులు జరిగాయని వివరించారు. ఆమె వెంట కౌన్సిలర్లు రాములు, పుష్పలతారెడ్డి, అనంత్‌రెడ్డి, ప్రవళి, పావని, అనంత్ రెడ్డి, కృష్ణ, కృష్ణారెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ పాండు, నాయకులు విజయ్‌కుమార్, లక్ష్మీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్ ఉన్నారు.

**ధారూరు:** మండల పరిధిలోని ధారూరు, ధారూరుస్టేషన్, రాంపూర్‌తండా, గట్టేపల్లి, రుద్రారం తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజూనాయక్, ప్రధాన కార్యదర్శి కావలి అంజయ్య, ధారూరు వైస్ ఎంపీపీ విజయ్‌కుమార్, నాయకులు వేణుగోపాల్ రెడ్డి, అంజయ్య, వెంకటయ్య, రాజేందర్‌రెడ్డి, బాలూనాయక్, రవీందర్ నాయక్, రాంచంద్రయ్య, రాములు, బాల్‌రాజ్‌నాయక్, గోపాల్, సోమ్లానాయక్, శ్రీనివాస్, సదానందం, గోవింద్‌రాజ్‌గౌడ్, చంద్రమౌళి, నాయకులు తదితరులు ఉన్నారు.

**మర్పల్లి:** మండలంలోని రావులపల్లి, దామస్తాపూర్, బూచన్‌పల్లి తదితర గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు సోమవారం గడప గడపకు తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాల సంక్షేమంతో పాటు గ్రామాలు అభివృద్ధి చెందుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రవీందర్, మాజీ వైస్ ఎంపీపీ అంజయ్య గౌడ్, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు మధుకర్, సర్పంచులు పాల్గొన్నారు.


మర్పల్లి: రావులపల్లిలో మ్యానిఫెస్టోను వివరిస్తున్న మాజీ వైస్ ఎంపీపీ అంజయ్య గౌడ్



ధారూరు: రాంపూర్ తండాలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు


వికారాబాద్:ధన్నారంలో ప్రచారం చేస్తున్న పార్టీ నాయకులు


ధారూరులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మండల పార్టీ నాయకులు

## ఊరూరా శరన్నవరాత్రి ఉత్సవాలు..

కొడంగల్, అక్టోబర్ 16: దసరా వేడుకల్లో భాగంగా కొనసాగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో జరుపుకొంటున్నారు. దుర్గా మాతకు ప్రత్యేక పూజలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. రోజుకో అవతారంలో అమ్మవారిని అలంకరించి పూజ లు నిర్వహిస్తున్నారు. సర్వాంగ సుందరంగా మండపాలను ఏర్పాటు చేసి వాడల్లో రంగు రంగుల విద్యుత్ దీపాల ఏర్పాటు చేశారు. ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం అమ్మవారికి తీరొక్క నైవేద్యాలను అందిస్తూ పూజించుకుంటున్నారు. కొన్ని చోట్ల 9రోజుల పాటు సాయంత్రం పూజా కార్యక్రమాల అనంతరం మంటపాల వద్ద అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. శరన్నవరాత్రి ఉత్సవాలతో గ్రామాల్లో భక్తి పారవశ్యం నెలకొంది. అమ్మవారికి పూజలు, భజనలతో సందడి నెలకొన్నది.


హస్నాబాద్‌లో అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

## సమన్వయంతో పని చేయాలి

**నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి రాహుల్‌శర్మ**



వికారాబాద్, అక్టోబర్ 16 : అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా తమకు కేటాయించిన విధులను అధికారులు అందరూ సమన్వయంతో పని చేయాలని వికారాబాద్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి రాహుల్‌శర్మ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ, వీవీటీ, అకౌంటింగ్ టీం, ఎంసీసీ, అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లతో ఎన్నికల విధుల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి టీంలో ఒక హెడ్ కానిస్టేబుల్, ఇద్దరు కాని స్టేబుళ్లు, వీడియోగ్రాఫర్‌లను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ టీంలన్నీ సమన్వయంతో పని చేస్తూ ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలు జరగకుండా చూడాలని సూచించారు. సీ-విజిల్ యాప్ ద్వారా నగదు, మద్యం, ఇతర కానుకలు పంపిణీ జరగకుండా నేరుగా ఫిర్యాదు చేస్తే వంద నిమిషాల్లో చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనలు జరగకుండా అన్ని టీంలు క్షేత్ర స్థాయిలో చురుకుగా పని చేయాలని సూచించారు. నగదు తరలింపు పై ఆంక్షలు విధించడం జరిగిందని, పలు ప్రాంతాలలో నిఘా బృందాలు, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు తనిఖీల్లో ఇప్పటి వరకు రూ.22 లక్షల నగదు స్వాధీనం చేసుకొని, జిల్లా ట్రెజరీ కార్యాలయంలో అప్పగించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో వికారాబాద్ డీఎస్పీ నర్సింహులు, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా పల్లకీ సేవ



వికారాబాద్, అక్టోబర్ 16 : దసరా ఉత్సవాలలో భాగంగా వికారాబాద్ పట్టణంలోని ఆలంపల్లి అనంతపద్మనాభస్వామి దేవాలయ ఆవరణలో సోమవారం హనుమంత వాహన సేవా కార్యక్రమం జరిగింది. ఇందులో భక్తులు అనంతపద్మనాభస్వామి వారి పల్లకీ మోస్తూ ఆలయ పురవీధుల్లో ఊరేగించారు. ఆలయ అధికారులు హనుమంత వాహనాన్ని, స్వామివారిని పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించారు.

## రూ.2.50లక్షల నగదు స్వాధీనం

కొడంగల్, అక్టోబర్ 16: ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ సరిహద్దు ప్రాంతా ల్లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల్లో ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ భరత్‌రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా సోమవారం మండలంలోని రావులపల్లి చెక్‌పోస్టు వద్ద నిర్వహించిన వాహన తనిఖీల్లో రూ.2.50లక్షల నగదు గుర్తించినట్లు తెలిపారు. నగదుకు సంబంధించి వివరాలు చూపించకపోవడంతో స్వాధీనం చేసుకున్నామన్నారు.

## నేడు ధారూరు మండలంలో ఎన్నికల ప్రచారం

ధారూరు,అక్టోబర్ 16: మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో మంగళవారం వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించనున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు రాజునాయక్, ప్రధాన కార్యదర్శి కావలి అంజయ్య సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ధారూరు మండలంలో మం గళవారం ఉదయం 7:00 లకు ఎమ్మెల్యే స్వగ్రామం కేరెల్లిలో ప్రచారం ప్రారంభిస్తారని, అనంతరం ఎబ్బనూరు, అల్లీపూర్, హరి దాస్‌పల్లి, చింతకుంట, ధారూరు స్టేషన్, ధారూరు గ్రామాల్లోను ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని తెలిపారు. మధ్యాహ్నం 2:30 కు మండల పరిధిలోని రాంపూర్ తండాలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని, అనంతరం గట్టేపల్లి, రుద్రారం గ్రామాల్లో ప్ర చారం నిర్వహిస్తారని తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★ రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.